భక్తుడైన యోహాను ఇట్లు వర్ణించాడు.

"మరియు ధవళమైన మహా సింహాసనమును దానియందు ఆసీనుడై యున్న యొకనిని చూచితిని; భూమ్యాకాశములు ఆయన సముఖము నుండి పారిపోయెను; వాటికి నిలువచోటు కనబడకపోయెను. మరియు గొప్ప వారేమి కొద్దివారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము యెదుట నిలువబడి యుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను. ఆ గ్రంథముల యందు వ్రాయబడి యున్నవాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి" (ప్రకటన 20:11-13).

## దండన ఉందండోయ్ !

అహరోను కుమారులు
నాదాబు అబీహులు
ధూపార్తులు చేతబట్టి
అన్యాగ్నిని తెచ్చిపెట్టి
దైవాగ్నితో దహనమైరి!

ఆధునిక బోధకులలో కొందరు
నాదాబు అబీహుల వలెనే నేడు
ప్రతిష్ఠితములో లౌకికమును
పవిత్రతలో అపవిత్రతను,
చేర్చి కూర్చుకుంటున్నారు పాపాన్ని!

యాజక బోధక వర్గానికి
అప్పుడే చెప్పాడు దేవుడు
ప్రతిష్ఠితములో లౌకికమును
అపవిత్రత నుండి పవిత్రతను
వేరుపరచుటే తమ విధియని !

సర్వజ్ఞులమనే స్వనీతిపరులు
ప్రజలమనే మెప్పునేకోరు పాస్టరయ్యలు
అధర్మకారులైన ఆచార్యులు
ఆత్మ గద్దింపులను అలక్ష్యం చేసేవాళ్ళు
ప్రచండాగ్ని దండనకు పాత్రులవ్వరా??

(హెబ్రీ 10: 26-31)

- యస్.జె. మేడిది, కొణితివాడ.



# దేవుని ఆలయము

## ( God's Temple )

కొరింథులో యున్న క్రీస్తు సంఘమునుకు పౌలు ఇట్లు చెప్పాడు. "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తుకారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" (1 కొరింథీ 6:19,20). కొరింథులోని ప్రజలు ఈ లోకభారములను విడిచి సువార్తకు విధేయులై నిజదేవుని, యేసుక్రీస్తును అంగీకరించిరి. వారు క్రైస్తవులు, క్రీస్తు సంఘస్థులు అయిరి. "మీరు మీ సొత్తుకారు" అని పౌలు వారికి చెప్పాడు. మన దేహము దేవునికే చెందును. ఆయన తన స్వరక్తముతో మనలను కొన్నారు. మన శరీరాత్మలు ఆయనవే. అందువలన మన దేహముతో దేవుని మహిమ పర్చాలి.

క్రైస్తవుడైన వాడు తన శరీరాన్ని దుర్వినియోగం చేసినా, అపవిత్రపరచినా అతడు దేవుని ఆత్మ నివసించు ఆలయాన్ని అపవిత్రపరుచును. "మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును" (1కొరింథీ 3:16,17). మనం దేవుని ఆలయమై యున్నాము గనుక, దేవునితో పాడుచేయబడకుండు నిమిత్తము మన దేహములను అపవిత్రపరచకూడదు.

పాపమును గూర్చి మత శాఖల వారు వివిధ రీతులగు బోధింతురు. ఆత్మయే పాపం చేయును గాని దేహము కాదని కొందరంటారు. మరి కొందరేమో శరీరమే గాని ఆత్మ పాపము చేయదంటారు. అయితే ఈ సమస్యకు బైబిలే జవాబిచ్చుచున్నది : "పాపము చేయువాడే మరణము నొందును" (The Soul that sinneth, it shall die) అని యెహెజ్కేలు 18:4లో పరిశుద్ధాత్ముడు చెప్పారు. గనుక "శరీర దురాశలకు లోబడు

నట్లుగా చావునకు లోనైన మీ శరీర మందు పాపమును ఏలనియ్యకుడి" యని అపో.పౌలు చెప్పాడు (రోమా 6:12). మరల శరీరకార్యములు చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని అతడు చెప్పాడు. అవేవనగా, "జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు మత్తతలు, అల్లరితో కూడిన ఆట పాటలు మొదలైనవి'' (గలతీ 5: 20,21).మానవుని ఆత్మ పాపము చేయును. ఆ పాపము శరీరముతో చేయును. అందువలనే, ''మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసు రాకడయందు నిందా రహితముగాను సంపూర్ణముగాను ఉండు నట్లు కాపాడబడును గాక" యని పౌలు ప్రార్థించాడు (1థెస్స 5:23).

కొందరు పొగత్రాగుచు, వారి దేహములను దేవునికి పవిత్రమైన ఆలయముగా యుంచు చున్నామని తలస్తారు. అయితే "పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనాలని'' మనకు చెప్పబడి యున్నది (రోమా 12: 1). క్రైస్తవులైన వారు పొగత్రాగుచు, మద్యపానము వగయిరా చేయుచు తమ శరీరములను పవిత్రముగా ఎట్లుంచు కొనగలరో నేనెరుగను. పొగ త్రాగుట వలన శరీరానికి ఎంత హాని కలుగునో ఏ వైద్యుని అడిగినా చెప్పును. రోగియైన వానికి వైద్యడవుసరమని యేసు చెప్పారు. సిగరెట్లు తయారు చేసే కంపెనీల వాళ్లే పొగత్రాగుట హానికరమని చెబుతారు. అట్లు ప్రకటి స్తారు. అయినా కోట్లాది ప్రజలు తమ డబ్బిచ్చి హాని కొనితెచ్చు కొనుచున్నారు.

క్రైస్తవులు తమ శరీరములను పవిత్రముగా ఉంచుకోవాలి. ఆత్మ నివసించు గృహమది. మన శరీరాలను పాడుచేసుకొంటే, దేవుడు మనలనే బాధ్యులుగా ఎంచును. అందువలన మన హృదయాలను, దేహములను ఎల్ల వేళలా పవిత్రంగా ఉంచుకోవాలి.

**- జాన్ హేరిస్**



# మనము చూడగలిగితే...

## ( If we could see)

"ఆయనను సిలువవేసినప్పుడు పగలు తొమ్మిది గంటలాయెను'' (మార్కు 15:25).

శుక్రవారం ఉదయం 9 గంటలకు యేసును సిలువవేసిరి. ఆ తతంగమంతా జరిగించుటకు పెద్ద సమయం పట్టదు. ఆ పని జరిగించిన వారు అందులో నిపుణులు. ఆ కార్యక్రమం అంతావారెరిగిన వారే. ఇంతకుముందు అనేకులను వారు సిలువ వేసి యుండిరి.

వారి పని అంతా అయిపోయి నప్పుడాసైనికులు కుట్లు లేని ఒక అంగికొరకు చీటీలు వేసికొనుచు కాలము గడుపుచుండిరి. అంతకు మించి సిలువవేయబడిన వ్యక్తి చనిపోయే వరకు అక్కడ కూర్చొని కని పెట్టుటయే వారి పని.

అదే సమయంలో ఒక గొప్ప సంగతి జరుగుచుయున్నది. గాని గొల్గొతాలో యున్న వారికి మాత్రము ఏమీ తెలియదు.

రోమీయుల విషయంలో యిది సత్యము. ప్రపంచాన్ని మార్చే ఈ సంఘటనలో వారు పోషించుచున్న పాత్ర విషయమై వారికి యేమీ ఎరుకలేదు. దేవుడే మానవుడని వారు ఊహించుకోలేదు, ఆయన నిస్వార్థము గా ప్రవర్తించడం వారికసలు తెలియదు. మెస్సీయను గూర్చి వారి కొక అభిప్రాయమున్నది. వారికి రక్షకుడవుసరమని వారికి తెలుసు. గాని వారు చేసింది తెలియక చేసారు. గనుక యేసు వారి కొరకు ప్రార్థించారు.

యూదులు గజిబిజికాకూడదు గాని వారు కూడ రోమీయులవలె సందిగ్ధంలో పడ్డారు. లేఖనములు వారి యొద్దఉన్నా, అనేక ప్రవచనములను వారెరిగియున్నా, మెస్సీయను గూర్చి వారికున్న అభిప్రాయములు చిందర వందరమయ్యాయి. దేవుడే మానవుడవుతాడని వారు ఊహించుకో లేకపోయారు. ఆయన బాధనొందు సేవకుడని తలంచలేకపోయారు. వారు